# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 1 జనవరి 2024 | పేజీలు 8


## మంత్రి పెద్దిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
# రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్**

తిరుపతిజిల్లా, వరదయ్యపాలెంమండలం, వైయస్ఆర్సిపి నాయకులు 2024 నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తిరుపతిలోని మంత్రి నివాసం నందు 2024 నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.సత్యవేడు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వలరెడ్డి, వరదయ్యపాలెం మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,వరదయ్యపాలెం సచివాలయం కన్వీనర్ పెన్నెం వెంకట రమేష్ ,చిన్నపాండూరు సచివాలయం కన్వీనర్ ఎం గిరి ప్రసాద్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎవరబ్బా...చంద్రగిరి టిడిపి అభ్యర్థి..?

**- సోషల్ మీడియాలో రకరకాల పేర్లు**

**- తికముకలో చంద్రగిరి ప్రజలు**

**చంద్రగిరి మేజర్ న్యూస్**

చంద్రగిరి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో సామాన్య ప్రజల్లో స్పష్టత లేకుండా పోతున్నది. తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరన్న విషయం అర్థం కావడం లేదు. పార్టీ కేడర్ కు అర్థం కాకుండా తలలు పట్టుకుంటున్నారు. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి అని స్పష్టమైంది. తెలుగుదేశం పార్టీలో ఇలాంటి స్పష్టత లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పులివర్తి నానిని ప్రకటించిన విషయం విధితమే. చంద్రగిరి నియోజకవర్గంలో నాని కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి కుటుంబం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఉంటారని ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారం కొద్దీ చల్లబడింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా లో పోస్టులు చేస్తున్నారు. దీంతో ప్రజలు తికమక చెందుతున్నారు. అసలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరు అన్న విషయం అధిష్టానం స్పష్టత ఇవ్వడం లేదు. కొంతమంది నాయకులు అధిష్టానం తమకు టికెట్ ఇస్తుందని ప్రచారం చేస్తున్నారు. పులివర్తి నాని మాత్రం ఎవరికైనా కామెంట్ చేయకుండా తన



మిగతా 2 లో

## కట్టమంచి చెరువు కట్టపై సూర్య నమస్కారాల బోర్డులు ఏర్పాటు

**- ఆరోగ్య పరిరక్షణ కోసం ఆచరణలోకి - నగర కమీషనర్ డా. జె అరుణ**

వివరాలు 3లో




కట్టమంచి చెరువు కట్టపై సూర్య నమస్కారాల బోర్డులు ఏర్పాటు చేపించిన నగర కమీషనర్ అరుణ

# 23వ వార్డు పండుగల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తంజావూరు కోలాటం**

**- పూల వర్షంతో ఎమ్మెల్యేకి ఎంపీకి ఘన స్వాగతం పలికిన వార్డు మహిళలు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

గడపగడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 23వ వార్డు కొండమిట్టలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తికి బ్రహ్మరథం ప్రజలు బ్రహ్మరథం పలికారు. రానున్న ఎన్నికలల్లో జగనన్నకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకుని అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకి వార్డు ఇంచార్జ్ వార్డ్ ఇంచార్జి ఎం అర్ మురళి యాదవ్, శ్రీవారి సురేష్,మీర్జా, నందా, జయ, శివకుమార్, షబ్బీర్, ఇదియతుల్ల, మహేష్, ప్రసాద్ యాదవ్, బుజ్జమ్మ , బండి శంకరా, ముని చంద్ర, సిద్దు, అనిల్, తదితరులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు పవర్, లోకేష్ యాదవ్, సిరాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

**గడపగడపకు వైయస్సార్ పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్యే**



# చెంగాళమ్మను దర్శించుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్

**- కలెక్టర్‌ను కలసిన దేవాంగ చేనేత నాయకులు**

**తిరుపతి,మేజర్ న్యూస్:**

31 డిసెంబర్ 2023 న ఆదివారం నాడు తెలుగు-తమిళ ప్రజల ఆరాధ్యదైవమైన సుళ్ళూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరీ దేవిని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి దర్శించుకున్నారు.కలెక్టర్ కు ఆలయ మర్యాదలు అందించారు.ఈ సందర్భంలో ఆర్డిఓ చంద్రముని సమక్షంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దేవాంగ చేనేత నాయకులు కలెక్టర్ తో మాట్లాడుతూ,ఈ మధ్య వచ్చిన తుఫానుకు దామా నెల్లూరు,కారిపాకం, బాలసుబ్రమణ్యం పేట, అండగుండాల,మాంబట్టు, మన్నారు పోలూరు ఏరియాలతో పాటు జిల్లాలో పలు చోట్ల,గుంటలలో నీరు వచ్చి,చేనేత ముడి సరకులు,పడుగు పాడైపోయి దెబ్బతిన్న మన వీవర్స్ ని ఆదుకోవాలని,కొన్ని ఏరియాలలో డోర్ టు డోర్ ఆర్థిక సహాయం చేసి చాలా ప్రాంతాల్లో ఆర్థిక సాయం అందక ఇబ్బంది పడుతున్న అందరిని ఆదుకుంటూ,ఈ చేనేత కుటుంబాలకు సహాయం అందించాలని కోరుతూ విన్నవించారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో సంబందిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్-ఏపీ రాష్ట్ర కోశాధికారి నాప కుమారస్వామి,దేవాంగ సాధికారిక సమితి తిరుపతి జిల్లా కో ఆర్డినేటర్ నాపముని రాజ,చెంగాలమ్మ ఆలయ పాలకమండలి సభ్యురాలు మన్నెముద్దు పద్మజ పాల్గొన్నారు.



# 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తుడా చైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్ :**

గత 10 సంవత్సరాలుగా మా కుటుంబాన్ని అక్కున చేర్చుకొని ఎంతగానో ఆదరిస్తున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.. గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ.. 2024 కు స్వాగతం పలుకుదామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలం సీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో నిస్వార్థంగా జనరంజక పాలన అందించారు. నేడు బడుగు, బలహీన వర్గాలు తలెత్తుకు తిరుగుతున్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజల బ్యాంక్ ఖాతాల్లోకే నేరుగా సంక్షేమ పథకాలు జమ చేస్తున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన పట్ల నమ్మకంతో అక్కున చేర్చుకున్న ప్రజలకు ఎంతో బాధ్యతాయుతంగా సేవకుడిగా నిరంతరం పనిచేశారు. ప్రజలు మెచ్చే ఎమ్మెల్యే మా నాన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని

మిగతా 2 లో

గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ.. 2024 కు స్వాగతం పలుకుదామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు.



# ఎవరబ్బా...చంద్రగిరి టిడిపి అభ్యర్థి..?

ప్రచారాన్ని సాగిస్తు న్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో ఉన్నారు. అలాగే నాని సతీమణి సుధా రెడ్డి, నాని తనయుడు వినీల్ ప్రచారాలు చేస్తూ ప్రజలకు వెళుతున్నారు.

**అధిష్టానం నానిని కాదని వేరే వారికి టికెట్ ఇవ్వగలదా...**

2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పులివర్తి నాని పోటీ చేసిన విషయం విధితమే. ఆ ఎన్నికల్లో నాని స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతుల్లో ఓటమి చెందారు. అప్పటినుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం పార్టీ ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. అలాగే చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా, ప్రస్తుతం చిత్తూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు గాను పనిచేస్తున్నారు. ఇతర పార్టీలోని ప్రముఖులను టిడిపిలోకి నాని తీసుకురావడంలో సఫలికృతమై అధిష్టానం మెప్పులు పొందారు. యువ నేత నారా లోకేష్ బాబు చేపట్టిన పాదయాత్రలో అన్ని తానై పాదయాత్రను విజయవంతం చేశారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఇచ్చే పట్టే కార్యక్రమాలలో నాని పాల్గొని అధిష్టానం చెప్పిన పనులను చేస్తున్నారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో జరిగిన నారా లోకేష్ బహిరంగ సభలో నానిని గెలిపించండి చంద్రగిరిని అభివృద్ధి చేస్తాం అని బహిరంగంగా నారా లోకేష్ బాబు ప్రజలను కోరారు. అంటే చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నాని అని చెప్పకనే లోకేష్ బాబు ఆయన పేరును ప్రకటించారు. ఇన్ని అర్హతలు కలిగిన పులివర్తి నానిని కాదని, వేరే వారికి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే సాహసం చేయగలదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను తిక్కముక పెట్టేందుకు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా

## మొదటి పేజీ తరువాయి

పులివర్తి నానికి అవకాశాలు అధిష్టానం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**దివాకర్ రెడ్డికి టిడిపి టికెట్....?**

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డిని అధిష్టానం ప్రకటిస్తుందంటూ కొంతమంది దీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన దివాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి కు చెక్కు పడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో తిరుపతి రూరల్ మండలం అత్యధిక ఓట్లు కలిపి ఉంది. ఈ మండలంలో రెడ్డి సామాజిక వర్గం అత్యధికంగా ఉంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే తిరుపతి రూరల్ మండలంలో భారీ మార్పు వస్తుందని పలువురు అంచనాలు వేస్తున్నారు. దీంతో డాలర్ గ్రూప్స్ అధినేత దివాకర్ రెడ్డి పేరు కూడా అధిష్టానం దృష్టికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

**చంద్రబాబును కలిసిన సైకం జయచంద్రారెడ్డి**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రగిరి నియోజకవర్గంలో గతంలో పిఆర్పి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సైకం జయచంద్రారెడ్డి గత నాలుగు రోజుల క్రితం చంద్రబాబును కలిశారు. గతంలో ఈయన టిడిపి ప్రభుత్వంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు. నియోజకవర్గంలో సైకం జయ చంద్ర రెడ్డికి కూడా బలమైన వర్గం ఉంది. గతంలో ఓడిపోయారనే సానుభూతి ఉంది.

**బిడి సుధా యాదవ్ పై టిడిపి కన్ను...**

చంద్రగిరి నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల వారి ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. నియోజకవర్గంలో దాదాపు 1,35,000 ఓట్లు బీసీలు ఉన్నాయి. దీంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఎమ్మెల్యే గా పోటీ చేయించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు యోచిస్తున్నట్లుగా తెలిసింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న యువ నాయకుడు, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి ఆశీస్సులు ఉన్న తిరుపతి రూరల్ మండలం పుది పట్ల గ్రామ సర్పంచ్ బడి సుధా యాదవ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే ఎలా ఉంటుంది అన్న ఆలోచనలో కూడా తెలుగుదేశం ఉన్నట్లుగా సమాచారం.

**అధిష్టానం స్పష్టత ఇవ్వాలి....**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు అధినేత అనేక రకాల ఆలోచన చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలిచిన దాఖలాలు లేవు. చరిత్రను తిరగరాసి టిడిపిని గెలిపించుకోవాలని ఆలోచనలో అధిష్టానం ఉంది. స్థానిక ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి తనయుడు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి కి పోటీగా బలమైన అభ్యర్థిని పెట్టి గెలిపించుకోవాలని చూస్తున్నది. అయితే చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానిని కొనసాగించాలని ఆలోచన కూడా అధిష్టానంకుంది. ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరన్న విషయం అధినేత చంద్రబాబు నాయుడు వెంటనే ప్రకటించాలి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థి ప్రకటించిన ఆలస్యమైతే పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు

చెప్పుకునేందుకు నేను ఎంతగానో గర్వపడుతున్నాను అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకిత భావంతో ఆయన ప్రజలకు సేవ చేసే వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నాను.

## కాణిపాకం గణనాధుని సేవలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీగణనాధుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రదేవాదాయ ధర్మదయా శాఖ కమిషనర్ సత్యనారాయణ (ఐ ఏ ఎస్ )ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద పూర్ణకుంభలతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్,ఆలయ ఈవో లు చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఎఈఓ లు ఎస్వీ కృష్ణా రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

**దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ**



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ సత్యనారాయణ ఆలయ అధికార్లు కు సూచించారు. ఈమేరకు ఆదివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ సత్యనారాయణ కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి సందర్శనార్థం వచ్చారు. ఈసంధర్భంగా కమిషనర్ దేవస్థానం లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ను గురించి ఆలయ అధికార్లు ను అడిగి తెలుసుకొని నమూనాలను పరిశీలించారు.

## కాణిపాకం అలయ ఆవరణలో మారేడు మొక్కను నాటిన దేవాదాయశాఖ కమిషనర్



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి అనుబంధం అలయమైన సిద్ది బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అద్దాల మండపం వెనుక భాగంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖా కమిషనర్ సత్యనారాయణ చేతులు మీదుగా మారేడు మొక్కను నాటి నీరు పోశారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ఈఈ వెంకట నారాయణ, ఎ ఈవోలు ఎస్వీ కృష్ణా రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధునికి దేవాదాయ శాఖకమిషనర్ పట్టు వస్త్రాలు సమర్పణ



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ సత్యనారాయణ పట్టు వస్త్రాలు ఆదివారం ఉదయం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,ఈ ఈ వెంకట నారాయణ,ఏఈవోలు ఎస్వీ కృష్ణా రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి,సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రముఖులు



**ఐరాల, మేజర్ న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని జాతీయషెడ్యూల్ కులముల (ఎస్సి) కమీషన్ సభ్యులు సుభాష్ రామనాద్ పార్థి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవిప్,రామదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రా రెడ్డిలు వేరు వేరుగా ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఈవో ఎ. వెంకటేశు, అర్చకులు, వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ ఈవో లు చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఎఈఓ , విద్యాసాగర్ రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లికట్టు టీషర్టు ఆవిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శానంభట్ల లో జరిగే జల్లికట్టు లో పాల్గొంటున్న రామచంద్రపురం మండల మచ్చారెడ్డిపల్లి నవీన్ ఎక్స్ ప్రెస్ టీ షర్ట్ ను తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆదివారం తన కార్యాలయంలో బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకలు, ఆర్ ఆర్ యూత్ పాల్గొన్నారు.



## ఉచిత గుండె చికిత్స శిబిరంకు విశేష స్పందన



**కుప్పం,మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ చే ఉచిత గుండె చికిత్స శిబిరం లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ మరియు జలపా నారాయణ హృదయాలయ , కోలార్ చే బి ఆర్ డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ , కుప్పం లో ఉచిత గుండె చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో 65 మంది కి పరీక్షించుకోగా 4 మందికి గుండెకు సంబంచించిన వ్యాధి ఉందని గుర్తించి వారిని ఉచిత గుండె శస్త్ర చికిత్సకు సిపారసు చేయడం జరిగింది. ప్రతి నెల ఆఖరి ఆదివారం ఉచిత గుండె చికిత్స శిబిరం జరిగుతుందని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్పర్సన్ డా / మహేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన బి ఆర్ డి హాస్పిటల్ అదినేత డా / సురేష్ బాబు గారికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యేన్ద్ర శేఖర్ గారు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సెక్రటరీ సెల్వం , కోశాధికారి ప్రసాద్ , డైరెక్టర్స్ డా / సుదర్శన్, డా / కృష్ణమూర్తి , శివ ప్రసాద్ , మతిన్ , చరణ్ , గిరిధర్ , గిరిధర్ , నారాయణ హృదయాలయ డా / కిరణ్ , వెంకట్రాంరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ సదస్సుకు

## ముఖ్య అతిథిగా మాజీ సీఎం

**బంగారుపాళ్యం మేజర్ న్యూస్**



రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో గుంటూరులో ఈనెల మూడవ తేదీన జరుగు పంచాయతీరాజ్ సదస్సు ను ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు జడ్పీటీసీ లు కార్పొరేటర్లు పాల్గొనాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు కోరారు.

## నేటి నుంచి అయోధ్య రామయ్య మంత్రాక్షింతల పంపిణీ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రంలో ఈనెల 22న రామాలయం ప్రారంభిస్తున్న నేపథ్యయంలో స్వామి వారి పవిత్ర మంత్రాక్షింతలు 1వ తేదీ సోమవారం నుంచి ప్రతి ఆలయంతో పాటు ఇంటింటికి వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులుతో కలిసి మాట్లాడారు. అయోధ్య రామాలయం ఆరంభాన్ని పురస్కరించుకొని అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం ఆధ్వరంలో భారతదేశమంతట ఢిల్లీ నుంచి గల్లీ వరకు రామయ్య చిత్రపటం, అయోధ్య ఆలయ నమూనా శ్రీరామ పవిత్ర మంత్రాక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు విశ్వ హిందూ పరిషత్ జిల్లాలో నగరాలు, పట్టణాలు, గ్రామాల చేరవేస్తూ పంపిణీ చేపడుతున్నామన్నారు. ప్రజలందరూ అత్యంత పవిత్రమైన మంత్రాక్షింతలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, రమాదేవి, భరణీకృష్ణ, నాగరాజ శర్మ, గురుప్రసాద్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ప్రజలతో సామరస్యంగా స్నేహభావంతో మెలగండి

**వార్షిక క్రైమ్ మీటింగ్ నందు పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి**







వార్షిక క్రైమ్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

**చిత్తూరు అర్బన్ మేజర్న్యూస్ :** ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టం పై గౌరవం పెంపొందేటట్లు మెలగాలని పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందుగల భవనములో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసింగ్ స్కిల్స్ పెంచుకోవాలని విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పని చేయలని వార్షిక నేర సమీక్షా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సహకారంతో క్లిష్టతరమైన కేసులను సైతం ఛేదించి బాధితులకు సకాలంలో న్యాయమందించగలిగాము. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ 2024వ సంవత్సరంలో స్నేహపూర్వక పోలీసింగ్ ప్రజలకు అందించేలా కృషి చేద్దామన రానున్న భారత దేశ పార్లమెంటరీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఏ విధమైన అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా లోని ఓటర్లు అందరు తమ ఓటు హక్కును ప్రశాంత మైన వాతావరణంలో వినియోగించుకుని రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర డిజిపి గారి ఆధ్వర్యంలో పకడ్బంది ప్రణాళికలను రూపొందించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగు విధంగా చర్యలు తీసుకొంటున్నాము.జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఈ రోజు ఎస్పీ గారు జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్ నందు వార్షిక నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ రాబోవు ఎన్నికల దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్ధం చేసుకోవాలని, అందరం ఇప్పటి నుండే సిద్ధంగా ఉండాలని ఎన్నికలు సజావుగా సాగేందుకు గల విషయాల గురించి అధికారులకు దిశానిర్దేశం చేసారు.రాబోవు ఎన్నికలకు అందరు సిద్దంగా ఉండాలని, రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామం సందర్శించాలని ప్రతి రోజు ఒక గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఇప్పటి నుండే వాహన తనికిలు ముమ్మరం చేయాలని తెలియజేసారు. జైలు నుండి విడుదలైన నేరస్థులపై నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా జైలు నుంచి బయటకు వచ్చిన వారిపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సి ఆర్ పి సి కేసులు, మిస్సింగ్, చీటింగ్, 102 సి ఆర్ పి సి ఐ సి యాక్ట్ కేసులు, సైబర్ నేరాలు ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు.కేసు నమోదు అయిన తర్వాత కోర్టులో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైనా దొంగతనం జరిగిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, నేరస్థుడు వదిలిన సాక్ష్యాదారాలు, సిసి కెమెరాల ఫుటేజీలను క్రోడీకరించి ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి పూర్తిమొత్తంలో దొంగిలించిబడిన సొమ్ము రికవరీ చేయాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలు/చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.క్రైమ్ మీటింగ్ అనంతరం ఈ సం. లో నేర చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ వెల్ఫేర్ లో భాగంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోలీస్ ఔట్ పోస్ట్ ను త్వరిత గతిన పూర్తిచేసినందుకు గాను పోలీస్ అధికారులను సిబ్బందిని క్యాష్ రివార్డ్స్ తో అభినందించారు.ఈ క్రైమ్ మీటింగ్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, ఎస్.బి. డి.ఎస్.పి. శ్రీనివాస రెడ్డి, 3 సబ్ డివిజన్ పోలీసు అధికారులు, జిల్లా నందు గల డిఎస్పీ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్.ఐ.లు అందరూ పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

**గెలుపు, ఓటములను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలి : వీసీ ఆచార్య డి.భారతి**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రీడా పోటీలలో గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.భారతి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో దక్షిణ రాష్ట్రాల విశ్వవిద్యాలయాల వాలీబాల్ మహిళల టోర్నమెంట్ డిసెంబర్ 27 నుంచి 31 వరకు ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు సమావేశానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజనీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా మానసిక శారీరిక గా అభివృద్ధి చెంది సరైన నిర్ణయాలు తీసుకోవడంలో పరిపూర్ణత సాధించగలరన్నారు. ఈ సందర్భంగా వారు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ఎస్ఆర్ యం విశ్వవిద్యాలయం చెన్నై, రెండవ బహుమతి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కోటయ్య, మూడవ బహుమతి జప్పిఐయారు యూనివర్సిటీ చెన్నై, నాలుగవ బహుమతి కాలికట్ కేరళ విశ్వవిద్యాలయం గెలుపొందారు. ఏఐయూ అబ్జర్వర్ కే. సెల్వకుమార్ ఇంత చక్కని టోర్నమెంట్ ఆర్గనైజ్ చేసినటువంటి యూనివర్సిటీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ అనురాధ, ఎఐయు అబ్జర్వర్ డాక్టర్ సెల్వ కుమార్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ జి.సారాసరోజినీ పాల్గొన్నారు.

## పేదలకు కుట్టుమిషన్లు వితరణ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ సేవాకార్యక్రమలలో భాగంగా ఆదివారం నగర పరిధిలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇద్దరు అర్హులైన పేదవారికి 30 వెలు విలువైన రెండు కుట్టు మిషన్లు ను ఆదివారం సాయిబాబా ఆలయం సమీపంలో లయన్స్ క్లబ్ తిరుపతి అధ్యక్షులు లయన్ డాక్టర్ సాయిప్రసాద్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తిరుపతికి ఒక ప్రత్యేకత ఉందని, ఇందులో వైద్యులు మాత్రమే ఉన్నారని, రోగులకు కావాల్సిన సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు లయన్స్ క్లబ్ స్థాపించబడిందనన్నారు. ఇందులో భాగంగానే నవంబర్ లో రుయా ఆసుపత్రికి 50 రు.విలువైన చెక్క బెంచీ లు వితరణ చేశమని, కొర్లగుంట కు చెందిన శివ కుమార్, వడమాలపేటకు చెందిన లోకేశ్వరిలకు వారి కుటుంబ పోషణకు అవసరమైన కుట్టు మిషన్ లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ లయన్ డా బాలాజీ, లయన్ డా.ఏ ఆర్ రెడ్డి, లయన్ డా.శ్రీనివాసరావు సూరిశెట్టి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కట్టమంచి చెరువు కట్టపై సూర్య నమస్కారాల బోర్డులు ఏర్పాటు

**- ఆరోగ్య పరిరక్షణ కోసం ఆచరణలోకి - నగర కమీషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** ఓం మిత్రాయ నమః ఓం రావీయేనమః ఓం సూర్యనారాయణ నమః అంటూ సూర్య నమస్కారాలు చేయడం ద్వారా నగర ప్రజలు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో నగర ప్రజల కోసం కట్టమంచి చెరువు కట్టపై ఉన్న వాకింగ్ ట్రాక్ లో సూర్య నమస్కారాల్లోని మొత్తం 12 ఆసనాలకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేశారు. మంచి ఆరోగ్యానికి సూర్య నమస్కారాలు ఎంతగానో దోహదపడతాయి. వీలును బట్టి ఈ ఆసనాలను అందరూ సులభంగా వేయవచ్చు. చెరువు కట్ట సుందరీకరణ పనుల్లో సూర్య నమస్కారాలపై అవగాహన పెంచడం కోసం మొత్తం 12 ఆసనాల చిత్రాలు.. ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ బోర్డులను ఏర్పాటు చేయించారు. కొత్త సంవత్సరంలో ఒక కొత్త ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమంపై నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సూర్య

చిత్తూరు, పెనుమూరు, గుడిపాల

సోమవారం 1 జనవరి 2024

# గ్రామీణ వ్యవసాయంపై అవగాహన





**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంత రైతులు అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసుకునేందుకు ఎస్ ఆర్ ఎమ్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెంగల్పట్టు డీన్ డాక్టర్ శ్రేయస్ ఆధ్వర్యంలో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్ కోర్సు చివరి సంవత్సరం విద్యార్థులకు రావే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.జవహర్ లాల్, కోర్సు ఉపాధ్యాయులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ నవీన్ కుమార్ వ్యవసాయ విస్తరణ విభాగ బాధ్యులు మహమ్మద్ ఇషానుల్లా గ్రామీణ వ్యవసాయ పద్ధతులను 90రోజులలో గ్రామాలలోని 60 రోజులపాటు బసచేస్తూ అధ్యయనం చేస్తామన్నారు. విద్యార్థులు, రైతు మధ్య పరస్పర బోధన, అవగాహన జరుగుతుందన్నారు. గ్రూపు సభ్యులుగా మృత్యుంజల సోఫియా, పసుపులేటి వసుంధర, కార్తీకనాథ్, హర్షిని, హరిణి, అభినయ, దేవిఅదిరై, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ యేడాది అయిన రేణిగుంటకు

## తాగు నీటి పరిష్కారం చూపండి

**- పట్టణ అధ్యక్షుడు మహబూబ్**



**రేణిగుంట, మేజర్ న్యూస్:**

రేణిగుంట మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య తాగునీటి సమస్యను రేణిగుంట పంచాయతీ ఈ యేడాది అయిన ప్రజలకూ తీర్చాలని రేణిగుంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆదివారము పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అంశంపై అయన మట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి, టీడీపి నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రూ.32 కోట్లతో ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేసి మండలానికి తాగునీటి సమస్య పరిష్కరిస్తే ప్రస్తుత పాలకుల చేతకానితనంతో నేడు మళ్ళీ సమస్య సృష్టించారు అలాగే సమస్యకు ఒక ప్రణాళిక అంటూ లేక నీటి సమస్యను ప్రస్తుత పాలకులు సృష్టించారని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు

## సంఘీభావం తెలిపిన ఏ పీ టీ ఫ్ జిల్లా అధ్యక్షులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**



సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న ఏ పీ టీ ఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్

జిల్లా కలెక్టరేట్ వద్ద 12 రోజుల పాటు నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్ష శిబిరాన్ని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ సందర్శించి సంఘీభావం తెలియజేసారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మాట్లాడుతూ వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సమాన పనికి సమాన వేతనం పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇతర బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేయడం జరిగింది ప్రభాకర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కలిగే లాభాలను వర్తింపజేయాలని ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, వాసుదేవయ్య, మురళీకృష్ణ, శంకరయ్య,అఫ్జల్ భాష, వేణు, లక్ష్మీపతి, పాల్గొన్నారు.

జిల్లా టిడిపి కార్యాలయంలో ఘనంగా

## ముందస్తు నూతన సంవత్సర వేడుకలు




జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతి కార్యక్రమాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

చిత్తూరు నగరం లోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. జడ్పీ మాజీ చైర్ పర్సన్ గీర్వాణి చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆటలు, పాటల పోటీలు, సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. హాజరైన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బియన్ రాజసింహులు జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గీర్వాణి, ఆమె భర్త, జిల్లా టిడిపి కార్యదర్శి చంద్రప్రకాష్, చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు నియోజకవర్గ నాయకులు సిఆర్ రాజన్ రుద్రయ్య నాయుడు హరిబాబు నాయుడు, బాలాజీ నాయుడు, జయప్రకాష్ నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, శ్రీధర్, త్యాగరాజు, వైవి రాజేశ్వరి, సీఎం విజయ, జనసేన పార్టీ నాయకులు దయారామ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు

జనవరిలో శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో

# విశేష ఉత్సవాలు

**తిరుపతి కార్పరేషన్ మేజర్ న్యూస్**

శ్రీకోదండ రామాలయంలో జనవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. జనవరిలో 6, 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఊంజల్‌సేవ, తిరువీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు.జనవరి 11న అమావాస్య సందర్భంగా ఉదయం 8 గంటలకు సహస్ర కలశాభిషేకం చేపడతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ జరుగనుంది. జనవరి 25న పౌర్ణమి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహిస్తారు. జనవరి 25వ తేదీ పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం జరుగనుంది. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా శ్రీరామచంద్ర పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 5.30 గంటలకు ఊంజల్‌సేవ, ఆస్థానం నిర్వహిస్తారు.

దళితుల భూములు

# ఆక్రమిస్తున్న భూ కబ్జాదారులు

**జేసిబిలతో ఇసుకను అక్రమంగా తరలింపు**

**రెవిన్యూ సిబ్బంది అండతో స్మశానాలను అమ్మేస్తున్నారు**

**జేసీ కి దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

దళితులకు సంబంధించిన భూములలో అక్రమంగా ప్రవేశించడమే కాకుండా దౌర్జన్యాలు చేస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భాన్సల్ కు దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అద్యక్షులు సి.శివరాజు జాయింట్ కలెక్టర్ కు జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. జిల్లాలో నిరుపేద దళితుల మీద జరుగుతున్న అవమానాలు , అత్యచారాలు, అక్రమ అరెస్ట్ లు, భుసమస్యలు, భూఆక్రమణలు, దౌర్జన్యాలు అవితిని సమూలంగా అరికట్టాలని వేడుకున్నారు. ముఖ్యంగా దళితుల భూములలో (ప్రభుత్య) ఎర్ర మట్టి మాఫియా, ఇసుక మాఫియా దౌర్జన్యంగా, మట్టిని జేసీబీ ద్వారా తరలిస్తోంది అన్నారు. క్రింది స్థాయి రెవిన్యూ, పోలీసులు అండతో టిప్పర్ల ద్వారా దొంగతనంగా తీసుకొని వెళ్ళుతున్నారని ఆరోపించారు. భూకబ్జాదారులు స్వర్ణముఖి నదిని, చెరువులను, కుంటలను, స్మశాన వాటికలను, రహదారిలను సైతం అమ్మే స్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వార దళితులకు చెందాల్సినటు వంటి ప్రభుత్వ పథకాలను సకాలంలో న్యాయపరంగా అందించాలని కోరారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ నాదృష్టికి తీసుకోచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు నూతనంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శుభం భాన్సల్ ను దళిత నాయకులు సి.మణి, బి.బాలరాజు, టి.నారాయణ స్వామి,ఎం. నరేష్ , మహేష్, రఘురామ్,కె.చంద్రశేఖర్, ప్రశాంత్, పి.గిరి సి.గంగయ్య, టి.రాజేశ్వరమ్మ టి.నాగార్జున, బి.సాయికుమార్, టి .సుబ్రహ్మణ్యం, టి.మహేష్ ,మురగయ్య, ,గోవిందురాజు, జీవనపాల్, ఆర్ముగం ,వరప్రసాద్, కార్తీక్, వెంకటేశు, గోపాల్, ప్రభు, కిరణ్, గణేష్, దానియేల్, దిలీప్ జిల్లా మహిళా నాయకులు లక్ష్మమ్మ ,సుగుణమ్మ, టి.కవిత, దేవానమ్మ , జ్యోతి, సరోజమ్మ, పార్వతి ఘనంగా సన్మానించారు.

## మున్సిపల్ కార్మికులు సమ్మెను విజయవంతం చేయండి - ఏఐటీయూసీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి మున్సిపల్ కార్మికులు జనరల్ బాడీ సమావేశం పాత జయరాం రావు పార్కు లొ జరిగింది, సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీ నుండి ప్రభుత్వంతో అనేక దపాలా చర్చలు జరిపినా పలితం లేదని హామీలు ఇవ్వడం తప్ప అమలుకు నోచుకోవడం లేదని ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో ఇమ్మని పదేపదే వెంటపడినా వాయిదాలు వేయడం తప్ప జీవోలు ఇవ్వడం లేదని, గత్యంతరం లేని పరిస్థితులలో ఏఐటియుసి జనవరి మూడవ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ కార్మికుల సమ్మెకు శ్రీకారం చుట్టిందని కార్మికులు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు జీవోలు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని అందులో కాళహస్తి మున్సిపల్ కార్మికులు ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనామాల గురవయ్య ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఎస్ మనీలు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపల్ పట్టణంగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు యూనియన్ కార్మికులకు అండగా ఉందని వారికి ఏ చిన్న సమస్య వచ్చినా తనదిగా భావించి పరిష్కారం అయ్యేంతవరకు కార్మికులను వెంటబెట్టుకుని ఉండే సంఘం ఏఐటియుసి అని సమస్య పరిష్కారం దిశగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని ప్రభుత్వం దిగివచ్చేదాకా సమ్మె విరమణ ఉండదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళి, సిపిఐ కార్యదర్శి గోపి , కార్తీక్, రజాక్, మునిసిపల్ యూనియన్ నాయకులు హరినాథ్, జాన్, వెంకటేష్, కొండమ్మ, హేమ, తిరుపాల్, మురళీకృష్ణ, రామకృష్ణ అనిల్, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## తిరుమలలో 5 లడ్డూ కౌంటర్లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ షిప్



**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమలలోని లడ్డూ కాంప్లెక్స్ లో గల 5 కౌంటర్లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ షిప్ అందించింది. ఈ మేరకు ఈ కౌంటర్లలో ఆదివారం ఉదయం టీటీడీ ఈఓ ఎవి.ధర్మారెడ్డి, బ్యాంకు ఎండి శ్రీనివాస శెట్టి పూజలు చేసి ప్రారంభించారు. ఇకపై ఈ ఐదు కౌంటర్లను బ్యాంకు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు







**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో కేంద్ర మంత్రి నారాఉణ్ టాటు రాణే, కేంద్ర మంత్రి క్రిషన్ పాల్ గుర్జార్, ఏపి మంత్రులు గుమ్మనూరు జయరాం, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇస్రో శాస్త్రవేత్తలు, చాముండేశ్వరి నాథ్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్, తెలంగాణ ఎమ్మెల్సీలు కూర రగోతం రెడ్డి, సుంకరి రాజు, సినీ దర్శకుడు మారుతీలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జనవరి 2న సర్వదర్శనం టోకెన్ల జారీ పునఃప్రారంభం

**తిరుమల మేజర్ న్యూస్**

తిరుపతిలోని కౌంటర్లలో జనవరి రెండవ తేదీన శ్రీవారి సర్వదర్శనం టోకెన్ల జారీ పునఃప్రారంభం కానుంది. డిసెంబర్ 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన సర్వ దర్శన టోకెన్లను ఇదివరకే జారీ చేసిన విషయం తెలిసిందే. తదుపరి సర్వదర్శనం టోకెన్లను జనవరి 2వ తేదీ ఉదయం 4 గంటల నుండి మంజూరు చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి దర్శన స్లాట్లు ప్రారంభమవుతాయి.

## మోడీ మన్‌కి బాత్ వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

భారతీయ జనతా పార్టీ తూర్పు మండల శక్తి కేంద్ర ఇన్చార్జి గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ దూరదర్శన్ ప్రచారాన్ని ఆదివారం వారి నివాసంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మోడీ ప్రసంగంలో అనేక విషయాలను తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, బాబు, ప్రసాద్, కళ్యాణి, రమణ, చంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



## సొంత పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నవారికి పుట్టగతులు ఉండవు

- నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యశోద రెడ్డి

- నారాయణస్వామికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే ఆత్మహత్య శరణ్యం : ఏఎంసి చైర్మన్ కమలాకర్ రెడ్డి



**పెనుమూరు మేజర్ న్యూస్**

గంగాధర్ నెల్లూరు నియోజవర్గం ప్రజల పక్షపాతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారాయణస్వామి కి టికెట్ ఇవ్వద్దంటూ కొందరు స్వార్థ నీచ రాజకీయ వ్యవహారాలు చేపడుతున్న ఓ పెత్తందార కులానికి చెందినవా ఓవర్గం నిన్న పార్టీ అధిష్టానానికి చెందిన పెద్దిరెడ్డి వద్ద వెళ్లి నారాయణస్వామి నీచ రాజకీయాలతో బురద చల్లారని, సొంత పార్టీలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడిచే వారికి ఆ దేవదేవుడు పుట్టగతులు ఉండవని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి అన్నారు. ఆదివారం పెనుమూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ పెనుమూరు మండలంలో అభివృద్ధికి మారుపేరుగా.. నీతికి, నిజాయితీకి నిదర్శనంగా ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పై పెత్తందారల ఆయన అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక నీచ రాజకీయాలతో ఓ దళిత ఎమ్మెల్యే అని చూడకుండా పార్టీ పెద్దల వద్ద చెప్పుడు మాటలు చెప్పుకుంటూ సంకలు గుద్దుకుంటున్న ప్రతి ఒక్కరికి ఇదే నా హెచ్చరి తీవ్రంగా ఉద్వేగనకు గురయ్యారు. మండలంలో పెత్తందార రాజకీయాన్ని స్వస్తి పలుకుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి చిన్న, పెద్ద నాయకులను అభివృద్ధి పరుస్తూ ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కల్పించిన నారాయణస్వామి పై కొందరు రాజకీయ దుర్మార్గులు ఆయనపై అవినీతిదారుడని మీడియా ముందర మొరగడం కాదని దమ్ము ధైర్యం ఉంటే ప్రజల ముందర వచ్చి నిరూపిస్తే తీసుకున్న రుణం పైన ఐదు లక్షల పైచిలుకే తాను తిరిగి ఇస్తానంటూ ఆయన సవాలు విసిరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుండి పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే నారాయణస్వామి కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే తాను మీడియా ముఖం ద్వారానే ఆత్మహత్య చేసుకునేందుకు కూడా వెనకాడబోనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి , మహిళా అభ్యర్థులు ఎంపీటీసీ యశోదా రెడ్డి, ఏఎంసి చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, జిల్లా మైనారిటీ కొప్షన్ నెంబర్ అమీన్ భాయ్,సర్పంచ్ జయచంద్రరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ దాము,రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి,లక్ష్మీపతి, రాజారెడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎమ్మెల్సీ భరత్ మున్సిపల్ చైర్మన్ అందజేశారు. శాంతిపురం మండలం కెనమాకులపల్లికి చెందిన సతీష్ కు రూ.2.40 లక్షలు, కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకేపల్లికి చెందిన గుణశేఖర్ కు రూ.1.20 లక్షలు, కంగుంది పంచాయతీ గిడ్డేగాని పెంటకు చెందిన కృష్ణవేణికి రూ.1.50 లక్షలు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసే ఆదుకున్న ఎమ్మెల్సీ భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :**

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకం అలంకరణ గావించారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో క్యూ లైన్ లని నిండిపోయాయి బొమ్మనూరు పాపన్న అన్నదానానికి రూ 10వేలు రాజంపేట శంషుద్దీన్ రూ 10వేల వరకు విలువచేసే అమ్మవారి పవిత్ర తీర్థం ఇచ్చే వెండి ఉద్ధరిని విరాళంగా అందించారు దాతలకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి ఆలయ పర్యవేక్షకుడు వీరకుమార్ అధికార అర్చక సిబ్బంది యాత్రికులకు సేవలందించారు

## శాఖాహారంతో గుండె పదిలం

### వాకర్స్ కు సాత్వికాహారం పంపిణిలో ఆర్కాట్ కృష్ణప్రసాద్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శాఖాహారమైన సాత్వికాహారం శరీరంలోని శక్తి స్థాయిలను సమతుల్యం చేస్తూ శరీరానికి శక్తితో పాటు ఆరోగ్యాన్ని అందిస్తూ సహకారం గుండెను పదిలం చేయడంలో ముందుంటుందని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ తెలిపారు. వినాయక సాగర్ రానున్న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాజా పండ్లు, కూరగాయలతో చేసిన బలమైన సాత్వికాహారాన్ని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగమాస్టర్ వెంకటేశ్వర్లు వారి బృందం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి 500 మంది వాకర్స్ సభ్యులకు సాత్వికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 2023 సం. లో చేసిన తప్పొప్పులు తొలగిపోవాలని కలియుగ దైవం శ్రీవారు నూతన సంవత్సరంలో గుండెను పదిలంగా దోహదపడే ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. సాత్వికాహారంతో ఆహ్వానం పలుకుతున్న యోగ బృందానికి వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరింతగా సేవా కార్యక్రమాలు చేసి ముందుకి తీసుకెళ్లాలని కార్యవర్గాన్ని కోరారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దశరథ రెడ్డి, యోగమాస్టర్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయుడు, యోగమాస్టర్ వెంకటేశ్వర్లు, పిఆర్ఓ కృష్ణంరాజు, నరసింహయ్య, కమలమ్మ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు బాటలో ఎస్ఎఫ్ఐ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

స్వాతంత్ర యోధులు కళలు కన్నా స్వరాజ్యం, సోషలిజం బాటలో భారత విద్యార్థి ఫెడరేషన్ నడుస్తూ అందరికీ విద్యా, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పిస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి భగత్ రవి అన్నారు. ఎస్ఎఫ్ఐ 54 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ ప్రకాశం భవనం వద్ద జిల్లా అధ్యక్షులు అక్బర్ జెండా ఆవిష్కరించారు. ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర నాయకులు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా ను కాపాడుకునేందుకు దేశం అంతటా అలుపెరుగనిపోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. దేశంలో రాష్టంలో భారత రాజ్యాంగం పరిరక్షణ కై, అందరికీ విద్యా కోసం పోరాడుతూ ప్రతిష్టత్మక విశ్వావిద్యాలయాలలో ఎస్ ఎఫ్ ఐ గెలుస్తూ పయనిస్తూ ఎయిడెడ్ విద్యా సంస్థల కొనసాగాలని రాష్ట్రంలో పెద్ద ఎత్తున పోరాటం చేసిందన్నారు. విద్యార్థుల హక్కులు కోసం, సమస్యలు పైమరింత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జెండాను నాయకుల ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు నరేంద్ర, వినోద్, నాయకులు వీరేష్, శివ అబ్బాస్, కిరణ్, సిటీ నాయకులు పురుషోత్తం, సతీష్, ప్రశాంత్, కిశోర్ పాల్గొన్నారు.



# జనవరి 5 నుండి వైయస్సార్ కానుక పింఛన్లు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ పింఛన్ కానుక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జనవరి 5 నుండి ప్రారంభించనున్నట్లు వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ ఆదివారం తెలిపారు. జనవరి నుండి వివిధ రకాల పింఛన్లు 2750 రూపాయల నుండి 3000 రూపాయలు వరకు పెంచడం జరిగిందన్నారు. మండలంలో 283 మంది పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని వీటిలో 173 మందిని గుర్తించి మంజూరుకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 110 మందికి అర్హతలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జనవరి 5 నుండి సంబంధిత వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఐదున జరిగే పింఛన్ల కార్యక్రమానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి హాజరై లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తారని ఎంపీడీవో తెలిపారు. అదేవిధంగా రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి 2వ తేదీ ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మొదటగా నల్లవెంగనపల్లి పంచాయతీలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ద్వారా సర్వేలు నిర్వహించి 1200 గృహాల్లో వివరాలను సేకరించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ ప్రజలకు సూచించారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో

## కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులుగా దినకర్ ప్రసాద్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటినగరం మండలం టి కేయంపేట పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి కె. దినకర్ ప్రసాద్ కార్వేటి నగరం మండల అధ్యక్షులుగా నియమించినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, చిత్తూరు జిల్లా డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ధన్యవాదములు. ఈ పదవి రావడానికి సహకరించినటువంటి గంగాధర నెల్లూరు నియోజకవర్గ కన్వీనర్ నారాయణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కన్నన్, మణికృష్ణ సుబ్బరాయుడు,బుల్లెట్ రవి గోవర్ధన రెడ్డి, చందురాణి హృదయపూర్వక ధన్యవాదములు.

## నింగిలోని చందమామ జగనన్నను చూశావా:అంగన్వాడీలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరంలోని మండల కార్యాలయ ప్రాంగణంలో 20 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ, సిఐటియు మండల కార్యదర్శులు మమత రాధమ్మలు ఆధ్వర్యంలో జగనన్నను చూశారా అంటూ కోలాటం ఆడారు అనంతరం అక్క చెల్లెమ్మల గోడు వినపడలేదా జగనన్న అంటూ గొబ్బిళ్ళు తడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సిఐటియు వాడ గంగరాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను గుర్తించకపోయినప్పటికీ నూతన సంవత్సరం లోనైనా శుభాకాంక్షలతో సీఎం తీపి వార్త చెబుతారని ఎదురుచూస్తున్నా మని అలాకాని పక్షంలో సమ్మెను తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం, ఎస్ఆర్ పురం వెదురుకుప్పం మండలాలు చదివిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## చట్టానికి అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై దస్తగిరి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కొత్త సంవత్సరం రానున్న నేపథ్యంలో డిసెంబర్ 31వ తేదీన రోడ్లపై పార్టీలు మద్యం సేవిస్తూ ఉండడం ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలపై అధిక స్పీడ్ తో వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం వంటివి చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దస్తగిరి తెలిపారు, బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీన పార్టీలు రోడ్లపై కేక్ కటింగ్ లు చేయరాదని ఓ ప్రకటనలో తెలిపారు.

## గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**



శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకం అలంకరణ గావించారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో క్యూ లైన్ లని నిండిపోయాయి బొమ్మనూరు పాపన్న అన్నదానానికి రూ 10వేలు రాజంపేట శంషుద్దీన్ రూ 10వేల వరకు విలువచేసే అమ్మవారి పవిత్ర తీర్థం ఇచ్చే వెండి ఉద్ధరిని విరాళంగా అందించారు దాతలకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి ఆలయ పర్యవేక్షకుడు వీరకుమార్ అధికార అర్చక సిబ్బంది యాత్రికులకు సేవలందించారు.

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి



నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తున్న సర్పంచ్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీకి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని బొమ్మేపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య డిప్యూటీ సీఎం నారాయణస్వామికి వినతి పత్రం అందించారు. ఆదివారం పుత్తూరులోని డిప్యూటీ సీఎం ఛాంబర్‌లో కలిసి మాట్లాడారు.పంచాయతీలో డిప్యూటీ సీఎం చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, కొన్ని సమస్యలు నిధుల సమస్యతో ఉన్నాయని, వాటికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలను డిప్యూటీ సీఎంకు సర్పంచ్ చొక్కా గోవిందయ్య తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన బాలికల కబడ్డీ జట్టు కోచింగ్ శిబిరము

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**



స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలోని ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్ 17 బాలికల జట్టు కోచింగ్ శిబిరం ముగిసింది రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు జాతీయస్థాయిలో జరిగే కబడ్డీ పోటీల్లో మన రాష్ట్ర జట్టు తలపడుతుందని పిడి వెంకటేశ్వర్లు రాజేంద్రబాబులు తెలిపారు నాలుగు రోజులపాటు జరిగిన కోచింగ్ శిబిరము నిర్వహణకు భోజన వసతి క్రీడాకారిణులకు సమ దుస్తులకు పంపిణీ చేసిన రాష్ట్ర యువకాకు నాడు అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ పిల్లారి ఏజెన్సీస్ పిల్లారి జీవన్ ప్రకాష్ జిల్లా ప్రైవేటు పిఈటిల సంఘ కార్యదర్శి లీలా కుమార్ నాగ్ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ గడియాల మహేష్ బాబులకు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి టిడిపిలు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపాయ భరోసా కింద సరుకులు పంపిణీ

-ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**



సిపాయి భరోసా ఆదివారం శ్రీకాళహస్తి మండలం వాగివేడు పంచాయితీ కి చెందిన యల్లంపల్లి ఎస్టి సెంటర్ కాలనీ చెంచు కృష్ణమ్మ మరణించారు, కుటుంబాన్ని డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఆమె కుమార్తె పల్లాల వనమ్మకి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బాబు, డాక్టర్ కే.వెంకటాద్రి, డాక్టర్ శ్రీను, పి.వెంకటయ్య, వాసుదేవరెడ్డి వై.మూర్తి, కే.వెంకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోబో హెూటల్లో లక్కీడిప్ విజేత ఎంపిక

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని రోబో హెూటల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన కారు బంపర్ లక్కీడిప్ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. గత సెప్టెంబర్ నెలలో రోబో హెూటల్ వినూత్న స్కీం ప్రవేశపెట్టింది. ఇందులో సుమారు 23 వేలకు పైగా కూపన్లు చేరాయి. బిరియాని తినండి కారు గెలుచుకోండి నినాదంతో మూడు నెలల క్రితం రోబో హెూటల్ కల్పించిన బంపర్ డ్రా కూపన్లు పంపిణీ చేశారు. బంపర్ లక్కీడిప్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ మేరకు ఆదివారం రాత్రి నిర్వహించిన లక్కీడిప్ డ్రా ద్వారా రోబో హెూటల్ అధినేత భర్తత్ కుమార్ రెడ్డి దంపతులు విజేతను ఎంపిక చేశారు. ఇందులో ఎంఆర్ పల్లికి చెందిన రాహుల్ కూపన్ నెంబర్ సి1311 ద్వారా ఏడు లక్షల విలువగలగా నిస్సాన్ మాగ్నిట్ కారును గెలుచుకున్నారు. హెూటల్ అధినేత భరత్ రెడ్డి విజేత రాహుల్ కు స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ కు కారును అందజేశారు. ఈ సందర్భంగా రోబో హెూటల్ అధినేత భరత్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నగర వాసులకు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ఈ వినూత్న స్కీం ప్రవేశపెట్టామన్నారు. తక్కువ ధరలకు నాణ్యమైన వంటకాలు రోబో హెూటల్లో అందిస్తున్నామని, ఇలాంటి వినూత్న స్కీములు ఇకపై మరిన్ని కొనసాగిస్తామని భరత్ కుమార్ రెడ్డి తెలిపారు

## శ్రీకృష్ణదేవరాయ విగ్రహ మహెూత్సవానికి తరలిరండి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**

పుంగనూరు భీమ గాని పల్లి బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ కాంస్య విగ్రహ మహెూత్సవానికి అందరూ తరలి రావాలని పలువురు పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక చాకలి వీధిలోని గంగమ్మ వివాహ వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సభలో నాయకులు ప్రసంగిస్తూ జనవరి 7న పుంగనూరు బైపాస్ లో రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్ రాష్ట్ర సాంస్కృతిక కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం ఎంపీపీ గాజుల రామ్మూర్తి పుంగనూరు పరిశీలకుడు జింకా చలపతి బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాం రెడ్డి ప్రకాష్ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ హెచ్ డి ఎస్ చైర్మన్ కళ్యాణ్ భరత్ వైకాపా యువజన నేత హరీష్ రాయల్ సర్పంచ్ శ్రీరామ్ భరత వరుణ్ శ్రీరామ్ అరుణ్ రాయల్ పూల త్యాగరాజు మండలంలోని బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండ చెవిరెడ్డి కుటుంబం

**- ఎంపీటీసీ సభ్యులు ధేయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి నియోజకవర్గంలో రైతులకు అండగా చెవిరెడ్డి కుటుంబ సభ్యులు నిలుస్తున్నారని చంద్రగిరి ఎంపీటీసీ సభ్యుడు దేయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి అన్నారు. చంద్రగిరి వారపు సంతలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ సంతకు వచ్చు వ్యాపారులు, రైతులు, మహీళలకు, ప్రజలకు వేయ్యి మందికి పైగా అన్నదానం చేసి ఆదుకున్న ఘనత చెవిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు. చెవిరెడ్డి కుటుంబం చంద్రగిరి నియోజకవర్గంలో అన్ని వారపు సంతలో ప్రతివారం అన్నదానం చేసి ఆదుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మనం అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రైతులనే గాక ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటానన్నారు. ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో జగనన్న ప్రజలు నాదుకోగా సన్నిధిలో ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు బండారు హేమచంద్రారెడ్డి, రాయలపురం సర్పంచ్ వెంకటయ్య, నాయకులు సిద్దిక్ ఖాన్, వెంకటేశ్, మణికంఠ, అబీద్, అంగేరి రాజశేఖర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

**ఎస్సై గిరిబాబు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**

రామచంద్రపురం మండలం ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతవం తమైన వాతావరణంలో జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ విదేశాలలో మద్యం సేవించిన ఉద్దేశించ బోమని రామచంద్రపురం మండల ఎస్సై గిరిబాబు హెచ్చరించారు. డిసెంబర్ 31 ఆదివారం రామచంద్రపురం మండలం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై గిరిబాబు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని ఎస్సై ఎస్ గిరిబాబు వివరిం చారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యుల తో కలసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండ లంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి శ్రీనివాస్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు సమీపంలో ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ఆదివారం సాయంత్రం సందర్శించారు. ప్రధాన దేవత శ్రీ మరకత శక్తి కాళీ అమ్మవారికి ముడుపులు చెల్లించారు. శ్రీ శక్తి పీఠం విశిష్టతను తెలుసుకున్నారు. కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి శ్రీ శక్తి పీఠం పీఠాదీశ్వరి శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి దివ్య ఆశీస్సులు పొందారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చేత ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఠం కార్యదర్శి శ్రీకాంత్ కార్య నిర్వహణ అధికారులు వేణుగోపాల్ ప్రతినిధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవం

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి స్వర్ణముఖి నది సమీపంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవం తిరుపతి మహతి ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పాఠశాల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సెలవుల్లో విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులకు బానిసలుగా మారకూడదన్నారు. సెలవులు వృధా కాకుండా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అత్యుత్తమంగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మంది ఎంతో గొప్పగా రాణిస్తూ అన్ని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. గత సంవత్సరం మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షలు సైతం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత శాతం సాధించారన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అమె కొరారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థినిని ఒక డైనమిక్ గా తయారు కావాలన్నారు. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల భవిష్యత్తు కోసం అత్యుత్తమ పాఠశాలలను ఎంపిక చేసుకోవాలని అప్పుడే ప్రతి విద్యార్థిని సైతం క్రమశిక్షణగా రాణించగలుగుతారు. చదివించాలి కదా అని నిర్లక్ష్యంగా ఎక్కడో పనికిరాని పాఠశాలలో చేర్పిస్తే వారి జీవితం అంధకారమవుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షిక నివేదికను విద్యార్థినిలకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు చదివి



వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్, లావణ్య, శ్రీదేవి, రహీనా, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**కేకపుట్టించిన డ్యాన్స్‌లు....**

బ్లూమింగ్ బర్డ్స్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు డ్యాన్స్ అదరగొట్టారు. తనకు తానే సాటి అంటూ పలు సినీ సాంస్కృతిక పాటలకు నృత్యాలు చేశారు. సాంస్కృతిక సంప్రదాయాలకు విలువలను విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ఆఫీసులో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**పలమనేరు, మేజర్ న్యూస్:**

పలమనేరు ఎంఈఓ కార్యాలయంలో 2024 నూతన డైరీ, క్యాలెండర్ ,స్టిక్కర్స్ ను ఎంఈవోస్ లీలారాణి మరియు శ్రీ బాల సుందరం గార్లచే ఆవిష్కరించారు తదుపరి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ. కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తున్నారు అన్నారు. జనవరి 2022 నుండి బకాయిలు పడిన పిఆర్సి, జడ్పిపిఎఫ్ లోన్స్ - ఫైనల్ పేమెంట్స్ , ఏపీజియల్ఐ ఫైనల్ పేమెంట్స్, సరెండర్ లీవులు, డి ఎ బకాయి లను ప్రభుత్వం నుండి వెంటనే విడుదల కోరుతూ జిల్లా కేంద్రంలో జనవరి మూడవ తేదీన చేపట్టిన ధర్నాకు ప్రైమరీ మరియు హైస్కూల్నుండి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు హరి గోవిందయ్య, అధ్యక్షుడు వేమ చంద్రారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మంజులా రాణి, హరికృష్ణ, మండల బాధ్యులు భాస్కర్, నాగరాజు, శేఖర్, బాలరాజు, రమేష్ బాబు, శ్రీనివాసులు, ప్రభాకర్, వెంకటముని, సదాద్, పి టి విజయ్ కుమారి, దేవి ప్రియ, భువనేశ్వరి, శోభారాణ, మని మేగల, స్టర్ల , శ్రీదేవి ,హసీనా తాజ్ ,తదితర సంఘ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షనర్లులైఫ్ సర్టిఫికెట్లను జనవరి1 నుండి ఫిబ్రవరి 29 లోగా ఆన్లైన్లో సమర్పించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి గురు రాజారావు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

2024 సంవత్సరము నకు రాష్ట్రంలో వున్న దాదాపు 4లక్షమంది ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను జనవరి 1 నుండి ఫిబ్రవరి 29 లోగా ఆన్లైన్లో సంబంధిత ఎస్టిఓ లకు సమర్పించాలని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్, ఎకౌంట్స్ ఏపీ అమరావతి వారు ఉత్తర్వులు జారీ చేసినారని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి గురు రాజారావు ఓ ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించిపెన్షనర్లు తమపిపిఓ నెంబరు,సి ఎఫ్ యుఎస్ నెంబరు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబరు,తమ సెల్ ఫోన్ తీసుకుని ఎస్టిఓ ఆఫీస్ కు వెళ్ళాలని తెలిపారు.జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా కూడా లైఫ్ సర్టిఫికేట్ పంపవచ్చునని తెలిపారు.అనారోగ్యంతో మంచానికి పరిమితమైన పెన్షనర్లు నిర్ణీత ధరకాస్తు ఫారంలో ఫోటోలు అతికించి కుటుంబ సభ్యుల ద్వారా సంబంధింత ఎస్టిఓ లకు సమర్పించాలి.అధికారులు వీడియో కాల్ ద్వారా పెన్షనర్లను చూసి దరఖాస్తు ఆమోదిస్తారని తెలిపారు.

## ఆట పాట ఆటపాటలతో అంగన్వాడి వర్కర్లు ఈరోజు నిరసన

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పలమనేరుమండలంలో ఐసిడిఎస్ ఆఫీస్ నందు 31 తేదీ. ఆదివారము 20 రోజు అంగన్వాడీ వర్కర్లు ఆట పాట నిరసన తెలిపా రు ఈ సమావేశానికి అధ్యక్షులుగా గిరిధ ర్ గుప్తా ఐ ఐఎఫ్టియు ఇషాక్ ఏ యు టి ఎస్ మంజునాథ్ వహించినారు. అంగన్వాడీ వర్కర్లు ఈరోజు కబడ్డీ ఆటలతో మరియు పాటలతో ఈరోజు నిరసన తెలిపారు ఈ నిరసన భాగంగా అంగనవాడి వర్కర్ సిఐటి యు భారతి ఏ యు టి ఎస్ శాంతి ఐఎఫ్టియు లక్ష్మి ప్రగతిశ్రీల చిలకమ్మా వారి ఇరువురు మాట్లాడుతూ ఈరోజు 20 రోజు అయినా మా డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల కు కనీస వేతనం 26,000/-రూపాయలు ఇవ్వాలి. గతంలో మీరిచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా 1000/- రూపాయలు వేతనం పెంచాలి. సుప్రిమ్ కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు అందరికీ గ్రాట్యూటీ అమలు చేయాలి. మినీ సెంటర్లు ను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం అనసూయ లత ధనమ్మ గాయత్రి నీరజ ఉష, సుమ, లక్ష్మీ, హిందు, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## నిల్వ గల స్టాకును ప్రతి రోజు చూడాల్సిందే!

**పాకాల, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ మద్యం దుకాణాలలో పని చేస్తున్న సూపర్ వైజర్ లు ప్రతి రోజు నిల్వ గల స్టాకు సరిచూసుకోవాల ని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు.. చిత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆదివారం పాకాల పట్టణంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి సూపర్ వైజర్ రోజూ నిల్వ గల స్టాకు చూసుకుంటున్నట్లైతే ఏలాంటి పొరపాట్లు జరగ కుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుంద న్నారు.స్టాకు వచ్చినప్పుడు కొంత మంది సూపర్ వైజర్ లు ఉండడం లేదన్న పిర్యాదులు తమకు అందుతున్నాయని అట్టి వారిని విచారించి కారణాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## - అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్లో పత్రికా విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మారు పేరు. శ్రీకాళహస్తిలో శాసనసభ్యులుగా నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి. నాన్న బొజ్జల గోపాల కృష్ణారెడ్డి లా అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. అభివృద్ధి చేయలేక పోయినా పారదర్శక పాలన అందించక పోయినా మళ్లీ నాకు ఓటు వేయవద్దు. ఇది నేను మనస్సాక్షిగా చెబుతున్న.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఓటుకు రూ.10వేలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. అలా ఇస్తే అందరూ తీసుకోండి. కానీ నిజాయితీగా పని చేసే నాకు ఓటు వేయండి" అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ తన పాదయాత్ర సందర్భంగా 51 హామీలు ఇచ్చారన్నారు. ఇందులో కేవలం ఆరు హామీలు మాత్రమే పాక్షికంగా అమలు చేశారన్నారు. జగన్ ది డమ్మీ మేనిపెస్టోనని ఆయన విమర్శించారు. వైసీపీ నేతలు జగన్ కు గుడి కడతారు కానీ పేదోళ్లకు మాత్రం కూడు పెట్టరన్నారు. జగన్ పాలన మొత్తం అవినీతిమయం అయిందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూమి, ఇసుక దోచుకు తింటున్నారన్నారు. జగనన్న కాలనీల్లో కనీస వసతులు కల్పించక పోవడంతో లబ్దిదారులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఊరందూరు సమీపంలో జగనన్న కాలనీ నిర్మాణం కోసం సేకరించిన భూమిలో పెద్ద అక్రమాలు జరిగాయన్నారు. ఎకరా ధర రూ.17.50 లక్షలు నిర్ణయించి భూయజమానులకు కేవలం రూ.6.50లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా సొమ్ము ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కాజేశారని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నేతల అక్రమాల కారణంగా జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మాణానికి ఇసుక కూడా కరువైందన్నారు. ఈ సమస్యపై తాను కలెక్టరు, ఆర్డీవో, తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఇక జగన్ పాలనపై బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. జగన్ తన పాదయాత్రలో ప్రజలకు నెత్తిన చెయ్యి పెట్టి... అధికారంలోకి వచ్చాక శఠగోపం పెట్టారన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీ పూర్తిగా విస్మరించారన్నారు. ముస్లింలకు ఇచ్చే పథకాలు మొత్తం రద్దు చేశారన్నారు. రైతు రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయలేదన్నారు. ఇలా చెబుతూ పోతే ప్రతి విషయంలో తనపై కూడా పోలీసులు అక్రమంగా 14కేసులు పెట్టారన్నారు. తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి తీరు చాలా వివాదాస్పదంగా ఉందన్నారు. ఆయన ఆ పోస్టుకు అనర్హుడన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తిలో వైసీపీ నాయకులు అక్రమంగా ఆక్రమించుకున్న ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు వైసీపీ నాయకుల వద్ద ప్రభుత్వ, ఎలాంటి భూములు ఎవరూ కొనుగోలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన వాటిని స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ఇది గమనించాలని సుధీర్ రెడ్డి కోరారు. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వ వైభవం తెస్తామన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మెరుగైన వసతులు కల్పించి పూర్వ కార్పోరేటుకు దీటుగా సేవలు అందిస్తామన్నారు. శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్ మళ్లీ ప్రారంభిస్తామన్నారు. మాడ వీధుల్లో రాజకీయ పార్టీల నేతలు ఫ్లెక్సీలు లేకుండా కేవలం దేవతా మూర్తులకు ఫోటోలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. కలంకారీ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకుపోతామన్నారు. కలంకారీ కళాకారులకు మెరుగైన ఉపాధి కల్పిస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గుమ్మడి పూడి దశరధాచారి, మిన్నల రవి, రాంబాబునాయుడు, ప్రతాప్ రెడ్డి,అస్మత్, పోలూరు శ్రీనివాసులురెడ్డి. దారా పాండు, ఢిల్లీ బాబు, వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన ఇంఛార్జి వినుత కోటా ఇంటింటికీ ప్రచారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీకాళహస్తి మండలం, తొండమాన్ పురం పంచాయతీలో మిట్ట వీధి , ఎగువ వీధి గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గుదిబండ లా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన ప్రభుత్వంలో అన్ని ధరలు సరలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి, నాయకులు గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చంద్ర శేఖర్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, పేట చిరంజీవి , గురవయ్య, మునయ్య, సురేష్, వినోద్ కుమార్, నితీష్ కుమార్, ఉదయ్, దుర్గ జనసైనికులు దాము, ఆది, జయ ప్రకాష్, పవన్ కుమార్, తరుణ్, నితీష్ , వెంకటేష్, చందు, మదు, ముని చరణ్, వినయ్, హేమంత్, తులసీ, గోపిలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం



### పవిత్ర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్

**రేణిగుంట, మేజర్న్యూస్:**

నూతన ఆంగ్ల సంవత్సర రోజైన నేడు ఈ రోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయురాలు రేణిగుంట మండల ఇంచార్జీ బియ్యపు పవిత్ర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రబాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యపు పవిత్రరెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూన్నమని తెలిపారు.

### నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంజీ రెడ్డి

**రేణిగుంట, మేజర్న్యూస్:**



రేణిగుంట పట్టణ ప్రజలకు ప్రజలకు 2024 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రేణిగుంట వైఎస్సార్సీపీ యువ నాయకుడు, రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పట్టణ ప్రజందరికీ నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తరఫున పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని, ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఈ నూతన సంవత్సరంలో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని ఎంజీ రెడ్డి ఆకాంక్షించారు.

